13-05-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు ఇక్కడకు మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు ట్యూషన్ తీసుకోవడానికి వచ్చారు, మీరు గవ్వ నుండి వజ్రముగా తయారవుతున్నారు"

ప్రశ్న:- పిల్లలైన మీకు ఈ చదువులో ఏ ఖర్చూ అవ్వదు, ఎందుకు?

జవాబు:- ఎందుకంటే మీ తండ్రే మీకు టీచర్. తండ్రి పిల్లల నుండి ఫీజు ఎలా తీసుకోగలరు. తండ్రికి పిల్లలుగా అయిన తర్వాత, వారి ఒడిలోకి వచ్చిన తర్వాత, వారసత్వానికి హక్కుదారులుగా అయ్యారు. పిల్లలైన మీరు ఏ ఖర్చూ లేకుండా గవ్వ నుండి వజ్రతుల్యమైన దేవతగా అవుతారు. భక్తిలో తీర్థయాత్రలు చేస్తారు, దాన పుణ్యాదులు చేస్తారు, కావున అందులో ఎంతో ఖర్చు అవుతుంది. ఇక్కడైతే తండ్రి పిల్లలకు రాజ్యాన్ని ఇస్తారు. మొత్తం వారసత్వమునంతటినీ ఉచితంగా ఇస్తారు. పావనముగా అవ్వండి మరియు వారసత్వాన్ని తీసుకోండి.

ఓం శాంతి. పిల్లలు, మేము విద్యార్థులము అని భావిస్తారు. తండ్రి యొక్క విద్యార్థులైన మీరు ఏమి చదువుతున్నారు? మనము మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే ట్యూషన్ ను తీసుకుంటున్నాము. ఆత్మలమైన మనం పరమపిత పరమాత్మ నుండి ట్యూషన్ తీసుకుంటున్నాము. జన్మ-జన్మలుగా స్వయాన్ని దేహముగా భావిస్తూ వచ్చామే కానీ ఆత్మగా భావించలేదని ఇప్పుడు అర్థం చేసుకున్నారు. ఆ లౌకిక తండ్రి ట్యూషన్ కొరకు వేరే చోటుకు పంపిస్తారు, సద్గతి కొరకు వేరే చోటుకు పంపిస్తారు. తండ్రి వృద్ధునిగా అయ్యాక, అతనికి వానప్రస్థములోకి వెళ్ళాలని మనసు కలుగుతుంది. కానీ వానప్రస్థము యొక్క అర్థము గురించి ఎవరికీ తెలియదు. వాణి నుండి అతీతంగా మనం ఎలా వెళ్ళగలము? అది బుద్ధిలో కూర్చోదు. ఇప్పుడైతే మనం పతితముగా ఉన్నాము. ఎక్కడి నుండైతే ఆత్మలమైన మనం వచ్చామో, అక్కడ మీరు పావనముగా ఉండేవారు. ఇక్కడకు వచ్చి పాత్రను అభినయిస్తూ, అభినయిస్తూ పతితముగా అయ్యారు. ఇప్పుడు మళ్ళీ పావనముగా ఎవరు తయారుచేయాలి? ఓ పతిత పావనా, అని పిలుస్తారు కూడా. గురువునైతే ఎవరూ పతిత-పావనా అని అనలేరు. గురువును చేసుకుంటారు, అయినా కానీ ఒక్కరిపై పూర్తి నిశ్చయం కూర్చోదు, అందుకే - మమ్మల్ని మా ఇంటికి లేక వానప్రస్థావస్థలోకి చేర్చే గురువు లభించాలి అని ఇంకా వెతుకుతూ ఉంటారు, దాని కొరకు ఎన్నో యుక్తులను రచిస్తారు. ఫలానావారికి ఎంతో మహిమ ఉంది అని ఎక్కడ వింటే అక్కడకు వెళ్ళిపోతారు. ఈ వృక్షానికి చెందిన అంటు ఎవరైతే ఉంటారో, వారికి మీ జ్ఞానము యొక్క బాణం తగులుతుంది. ఇది స్పష్టమైన విషయం అని వారు భావిస్తారు. తప్పకుండా మీరు వానప్రస్థావస్థలోకి వెళ్తారు కదా. ఇదేమంత పెద్ద విషయం కాదు. టీచరుకు స్కూల్లో చదివించడమనేది పెద్ద విషయమేమీ కాదు. భక్తులకు ఏమి కావాలి? ఇది కూడా ఎవ్వరికీ తెలియదు. ఇప్పుడు పిల్లలైన మీరు ఈ డ్రామా చక్రాన్ని బాగా తెలుసుకున్నారు. తప్పకుండా ఇంతకుముందు తండ్రే వారసత్వాన్ని ఇచ్చారు, దానిని మళ్ళీ ఇప్పుడు ఇస్తున్నారు, కావున మళ్ళీ అదే అవస్థలోకి వస్తారు, ఇది పిల్లలైన మీరు అర్థం చేసుకుంటారు. మొట్టమొదటి ముఖ్యమైన విషయమేమిటంటే, పావనంగా అయ్యేందుకు తండ్రిని స్మృతి చేయాలి. లౌకిక తండ్రి అయితే అందరికీ గుర్తుంటారు. పారలౌకిక తండ్రి గురించి తెలియనే తెలియదు. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయడమనేది అతి సహజము కూడా, అలాగే అతి కష్టము కూడా అని ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు.

ఆత్మ ఎంతో చిన్నని సితార. తండ్రి కూడా సితారయే. వారు సంపూర్ణ పవిత్ర ఆత్మ మరియు ఇతను సంపూర్ణ అపవిత్ర ఆత్మ. సంపూర్ణ పవిత్రమైనవారి సాంగత్యము తీరానికి చేరుస్తుంది... అటువంటి సాంగత్యము ఒక్కరిదే లభించగలదు. సాంగత్యము తప్పకుండా కావాలి. మళ్ళీ పంచ వికారాల రూపీ రావణుడి చెడు సాంగత్యము కూడా లభిస్తుంది. దానిని రావణ సాంప్రదాయము అనే అంటారు. మీరు ఇప్పుడు రామ సాంప్రదాయము వారిగా అవుతున్నారు. మీరు రామ సాంప్రదాయము వారిగా అయిపోయాక ఇక ఈ రావణ సాంప్రదాయము ఉండదు. బుద్ధిలో ఈ జ్ఞానం ఉంది. రామ అని భగవంతుడిని అంటారు. భగవంతుడే వచ్చి రామ రాజ్యాన్ని స్థాపన చేస్తారు అనగా సూర్యవంశీ రాజ్యాన్ని స్థాపన చేస్తారు. రామ రాజ్యం అని కూడా అనరు, కానీ అర్థం చేయించడానికి - రామ రాజ్యం మరియు రావణ రాజ్యం అన్నది సహజముగా ఉంటుంది. వాస్తవానికి అది సూర్యవంశీ రాజ్యము. 'వజ్రతుల్యమైన జీవితము ఎలా తయారవుతుంది' అని మీది ఒక చిన్న పుస్తకము ఉంది. ఇప్పుడు వజ్రతుల్యమైన జీవితము అని దేనిని అంటారు అన్నది మీకు తప్ప మనుష్యులకేమి తెలుసు. 'వజ్రతుల్యమైన దేవతా జీవితము ఎలా తయారవుతుంది' అని వ్రాయాలి. దేవత అన్న

పదాన్ని అందులో కలపాలి. మనం వజ్రతుల్యమైన జీవితాన్ని ఇక్కడ తయారుచేసుకుంటున్నామని మీరు అనుభవం చేస్తారు. దానిని తండ్రి తప్ప ఇంకెవ్వరూ తయారుచేయలేరు. పుస్తకం బాగుంది, అందులో కేవలం ఈ పదాన్ని కలపండి. మీరు అసురీ గవ్వతుల్యమైన జన్మ నుండి దైవీ వజ్రతుల్యమైన జన్మను ఒక్క క్షణంలో చిల్లిగవ్వ ఖర్చు లేకుండా ప్రాప్తించుకోగలరు. కొడుకు తండ్రి వద్ద జన్మ తీసుకుంటాడు మరియు వారసత్వానికి హక్కుదారునిగా అవుతాడు. అందుకోసం కొడుకుకు ఏమైనా ఖర్చు అవుతుందా? ఒడిలోకి రాగానే వారసత్వానికి హక్కుదారునిగా అవుతాడు. ఖర్చు తండ్రి చేస్తారే కానీ కొడుకు చెయ్యడు. ఇప్పుడు మీరు ఏం ఖర్చు చేసారు? తండ్రికి పిల్లలుగా అవ్వడంలో ఏమైనా ఖర్చు అవుతుందా? లేదు. ఏ విధంగా లౌకిక తండ్రికి చెందినవారిగా అవ్వడానికి ఏ ఖర్చు అవ్వదో, అలాగే పారలౌకిక తండ్రికి చెందినవారిగా అవ్వడానికి కూడా ఏ ఖర్చూ అవ్వదు. ఇది తండ్రి కూర్చొని చదివిస్తారు, చదివించి మిమ్మల్ని దేవతలుగా తయారుచేస్తారు. మీరేమీ చిన్న పిల్లలు కారు, మీరు పెద్దవారు. తండ్రికి చెందినవారిగా అవ్వడంతో తండ్రి సలహాను ఇస్తారు, మీరు మీ రాజధానిని స్థాపన చేసుకోవాలి. ఇందులో పవిత్రముగా తప్పకుండా అవ్వాలి. ఇందులో ఖర్చు అనేది అసలేమీ అవ్వదు. గంగ వద్దకు వెళ్ళారు, తీర్థాల వద్దకు స్నానాలు చేయడానికి వెళ్ళారు, అందుకోసం ఖర్చు అయితే చేస్తారు కదా. మీకు బాబాపై నిశ్చయం ఏర్పడింది, అందులో ఏమైనా ఖర్చు అయ్యిందా? మీ వద్ద సెంటర్లకు వస్తారు. మీరు వారికి ఇలా చెప్తారు - ఇప్పుడు అనంతమైన తండ్రి యొక్క వారసత్వాన్ని తీసుకోండి, తండ్రిని స్మృతి చేయండి. వారు తండ్రి కదా. తండ్రి స్వయంగా అంటారు - నా వారసత్వము మీకు కావాలంటే పతితము నుండి పావనముగా అవ్వండి, అప్పుడు పావన విశ్వానికి యజమానులుగా అవ్వగలుగుతారు. తండ్రి వైకుంఠాన్ని స్థాపన చేస్తారని కూడా మీకు తెలుసు. వివేకవంతులైన పిల్లలు బాగా అర్థం చేసుకుంటారు. ఆ చదువులో ఎంత ఖర్చు అవుతుంది, ఈ చదువులో ఎటువంటి ఖర్చూ లేదు. నేను అవినాశీ, ఈ శరీరము వినాశనం అయిపోతుంది అని ఆత్మ అంటుంది. పిల్లలు మొదలైనవారందరూ వినాశనమైపోతారు. అచ్ఛా, మరి ఇంత ధనమునేదైతే జమ చేసుకున్నారో దానిని ఏమి చేస్తారు? ఆలోచన అయితే కలుగుతుంది కదా. కొందరు షావుకార్లు కూడా ఉంటారు, ఒకవేళ వారికి ఎవరూ లేకపోతే, అటువంటి వారికి జ్ఞానం లభిస్తే, ఇక ఇటువంటి పరిస్థితిలో ఈ ధనాన్ని ఏమి చేసుకుంటాము అని భావిస్తారు. చదువు అనేది సంపాదనకు ఆధారము. బాబా చెప్పారు - అబ్రహం లింకన్ ఉండేవారు, అతను ఎంతో పేదవారు, రాత్రివేళ మేల్కొని చదువుకునేవారు, అలా చదువుకుని, చదువుకుని ఎంత చురుకైనవారిగా అయ్యారంటే, ఇక ప్రెసిడెంట్ గా అయిపోయారు. అందుకోసం ఏమైనా ఖర్చవుతుందా? ఏమీ లేదు. ఎంతోమంది పేదవారిగా ఉంటారు, వారి చదువుల కోసం గవర్నమెంట్ వారి నుండి డబ్బేమీ తీసుకోదు. ఈ విధంగా ఎంతోమంది చదువుకుంటారు, అలాగే అతను కూడా ఏ ఫీజు లేకుండా ప్రెసిడెంట్ అయ్యారు. ఎంత పెద్ద పదవిని పొందారు. అలాగే ఈ గవర్నమెంట్ కూడా ఏ ఖర్చూ తీసుకోదు. ప్రపంచములో అందరూ పేదవారేనని ఈ గవర్నమెంట్ భావిస్తుంది. ఎంతటి షావుకారులైనా, లక్షాధికారులైనా, కోటీశ్వరులైనా, వారిని కూడా పేదవారు అనే అంటారు. నేను వారిని షావుకారులుగా తయారుచేస్తాను. ఎంత ధనము ఉన్నా కానీ అదంతా ఇంకా కొన్ని రోజుల వరకు మాత్రమేనని మీకు తెలుసు. అదంతా మట్టిలో కలిసిపోతుంది. కావున పేదవారన్నట్లే కదా. మొత్తం ఆధారమంతా చదువుపైనే ఉంది. తండ్రి చదువు చెప్పేందుకు పిల్లల నుండి ఏమి తీసుకుంటారు? తండ్రి అయితే విశ్వానికి యజమాని. మేము భవిష్యత్తులో ఈ విధముగా అవుతాము అని పిల్లలకు తెలుసు. దీనిని స్థాపించేందుకు నేను వచ్చాను. బ్యాడ్జిలో కూడా ఈ వివరణ ఉంది. కొత్త-కొత్త ఆవిష్కరణలు వెలువడుతూ ఉంటాయి. శివబాబా అంటారు, నా ఆత్మ ఏదైతే ఉందో అందులో మొత్తం పాత్ర అంతా నిశ్చితమై ఉంది. ఎవరైతే వికారులుగా, పతితులుగా అయ్యారో, వారిని తండ్రి వచ్చి పావనముగా తయారుచేస్తారు. 5000 సంవత్సరాల క్రితం తండ్రి నుండి విశ్వ రాజ్యాధికారాన్ని తీసుకున్నామని మీకు తెలుసు. ముఖ్యమైన విషయము - నన్నొక్కరినే స్మృతి చేయండి అని తండ్రి చెప్తారు. సమ్ముఖముగా చెప్తారు. రథము లభించింది కావున తండ్రి కూడా వచ్చేసారు. రథమైతే తప్పకుండా ఒకటే నిశ్చితమవుతుంది కదా. ఇది తయారై-తయారుచేయబడిన డ్రామా. ఇందులో మార్పు ఏమీ జరగదు. ఈ వజ్రాల వ్యాపారి ప్రజాపిత బ్రహ్మాగా ఎలా అవుతారు? అని అంటారు. ఇతను వజ్రాల వ్యాపారి కదా అని భావిస్తారు. రత్నాలలో కూడా ఒకటి ఇమిటేషన్ ఉంటుంది, ఒకటి రియల్ ఉంటుంది. అలాగే ఇందులో కూడా నిజమైన రత్నాలను తండ్రి ఇస్తారు, కావున అవి ఇక దేనికి పనికొస్తాయి. ఇవి జ్ఞాన రత్నాలు. వీటి ముందు ఆ రత్నాలకు ఏ విలువా లేదు. ఎప్పుడైతే ఈ రత్నాలు లభించాయో, అప్పుడు - ఇక ఆ రత్నాల వ్యాపారము ఎందుకూ పనికిరాదు, ఈ అవినాశీ జ్ఞాన రత్నాలు ఒక్కొక్కటి లక్షల రూపాయల విలువైనవి అని భావించారు. మీకు ఎన్ని రత్నాలు లభిస్తుంటాయి. ఈ జ్ఞాన రత్నాలే సత్యమైనవిగా అవుతాయి. తండ్రి జోలెను నింపేందుకు ఈ రత్నాలను ఇస్తారు అని మీకు తెలుసు. ఇవి ఉచితంగా లభిస్తాయి. ఇందులో ఖర్చేమీ లేదు. అక్కడైతే గోడలు, ఇంటికప్పుల పైన కూడా వజ్ర-వైఢూర్యాలు పొదగబడి ఉంటాయి. వాటికి అక్కడ ఏం విలువ ఉంటుంది. విలువ అనేది తర్వాత ఉంటుంది. అక్కడైతే వజ్ర-వైఢూర్యాలు కూడా

మీకు అసలు ఏమీ కాదు. ఈ నిశ్చయం పిల్లలకు ఉండాలి.

వీరు రూప్ (యోగీ) కూడా మరియు బసంత్ (జ్ఞానీ) కూడా అని తండ్రి అర్థం చేయించారు. బాబాది చాలా చిన్న రూపము. వారిని జ్ఞానసాగరుడు అని అంటారు. ఇవి జ్ఞాన రత్నాలు, వీటి ద్వారా మీరు ఎంతో ధనవంతులుగా అవుతారు. అంతేకానీ, అమృతము లేక నీరు మొదలైనవాటి వర్షము ఏదీ లేదు. చదువులో నీటి విషయమే ఉండదు. పావనముగా అవ్వడంలో ఖర్చు యొక్క విషయమేదీ లేదు. మీకు ఇప్పుడు వివేకం లభించింది. పతిత-పావనుడైతే ఒక్క తండ్రేనని మీరు భావిస్తారు. మీరు మీ యోగబలం ద్వారా పావనంగా అవుతున్నారు. పావనంగా అయి పావన ప్రపంచములోకి వెళ్ళిపోతారని మీకు తెలుసు. మరి ఇప్పుడు రైట్ ఇదా లేక అదా? ఈ విషయాలన్నింటిలో బుద్ధి నడవాలి. డ్రామాలో ఈ భక్తి యొక్క పాత్ర కూడా జరగవలసిందే. తండ్రి అంటారు, ఇప్పుడు మీరు పావనంగా అయి పావన ప్రపంచములోకి వెళ్ళాలి. ఎవరైతే పావనంగా అవుతారో, వారు వెళ్తారు. ఎవరైతే ఇక్కడికి చెందిన అంటు అయి ఉంటారో, వారు వెలువడుతారు. మిగిలినవారు ఏమైనా అర్థం చేసుకుంటారా. వారైతే ఊబిలో చిక్కుకునే ఉంటారు. వారు ఎప్పుడైతే వింటారో అప్పుడు చివరిలో - ఓహో ప్రభూ నీ లీల, మీరు పాత ప్రపంచాన్ని కొత్తగా ఎలా తయారుచేస్తారు అని అంటారు. మీ ఈ జ్ఞానము వార్తాపత్రికల్లో ఎంతగానో ముద్రింపబడుతుంది. విశేషంగా ఈ చిత్రాలను వార్తాపత్రికల్లో రంగులతో వేయండి మరియు ఇలా వ్రాయండి - శివబాబా ప్రజాపిత బ్రహ్మ ద్వారా చదివించి స్వర్గాధిపతులుగా, ఈ లక్ష్మీ-నారాయణులుగా తయారుచేస్తారు అని. ఎలా తయారుచేస్తారు? స్మృతియాత్ర ద్వారా. స్మృతి చేస్తూ-చేస్తూ మీ తుప్పు వదిలిపోతుంది. నన్నొక్కరినే స్మృతి చేయండి, స్వయాన్ని ఆత్మగా భావించండి - అని తండ్రి చెప్తున్నారు అని మీరు నిలబడి-నిలబడే అందరికీ ఈ దారిని తెలియజేయవచ్చు. ఘడియ-ఘడియ ఈ స్మృతిని కలిగించి అప్పుడు చూడండి - వారి ముఖము ఏమైనా మారుతుందా, నయనాలు నీటితో తడుస్తున్నాయా. అప్పుడు ఎంతోకొంత బుద్ధిలో కూర్చుంది అని భావించండి. మొట్టమొదట ఈ ఒక్క విషయాన్నే అర్థం చేయించాలి. 5000 సంవత్సరాల క్రితం కూడా - నన్నొక్కరినే స్మృతి చేయండి అని తండ్రి చెప్పారు. శివబాబా వచ్చారు, కావుననే శివజయంతిని జరుపుకుంటారు కదా. భారత్ ను స్వర్గముగా తయారుచేయడానికి ఇదే అర్థం చేయించారు - నన్నొక్కరినే స్మృతి చేసినట్లయితే మీరు పావనముగా అయిపోతారు. చిన్న-చిన్న పిల్లలు కూడా ఈ విధంగా కూర్చొని అర్థం చేయించాలి. అనంతమైన తండ్రియైన శివబాబా ఈ విధంగా అర్థం చేయిస్తారు అని చెప్పాలి. 'బాబా' అన్న పదము ఎంతో మధురమైనది. బాబా మరియు వారసత్వము - ఇంతటి నిశ్చయములో పిల్లలు ఉండాలి. ఇది మనుష్యుల నుండి దేవతలుగా తయారయ్యేందుకు ఉన్న విద్యాలయము. దేవతలు పావనముగానే ఉంటారు. ఇప్పుడు తండ్రి అంటున్నారు - స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్ను స్మృతి చేయండి, మన్మనాభవ. ఈ పదాన్ని మీరు విన్నారు. ఒకవేళ విని ఉండకపోతే తండ్రి వినిపిస్తారు. తండ్రి అంటారు, నేనే పతిత-పావనుడను, నన్ను స్మృతి చేసినట్లయితే మీ తుప్పు వదిలిపోతుంది మరియు సతోప్రధానముగా అయిపోతారు. శ్రమ అంతా ఇందులోనే ఉంది. జ్ఞానము గురించి అయితే అందరూ చాలా బాగుంది, ఇది ఫస్ట్ క్లాస్ జ్ఞానము అని అంటారు. కానీ ప్రాచీన యోగము గురించి ఎవరికీ తెలియనే తెలియదు. పావనంగా అయ్యే విషయాన్ని మీరు వినిపించినా కూడా అర్థం చేసుకోరు. తండ్రి అంటారు, మీరందరూ పతితముగా, తమోప్రధానముగా అయిపోయారు, ఇప్పుడిక స్వయాన్ని ఆత్మగా భావిస్తూ నన్ను స్మృతి చేయండి. నిజానికి ఆత్మలైన మీరు నాతోపాటు ఉండేవారు కదా. మీరు నన్ను ఓ గాడ్ ఫాదర్, రండి అని పిలుస్తారు కూడా. ఇప్పుడు నేను వచ్చాను, మీరు నా మతముపై నడవండి. ఇది పతితము నుండి పావనముగా అయ్యేందుకు మతము. నేను సర్వశక్తివంతుడను, సదా పావనుడను. ఇప్పుడు మీరు నన్ను స్మృతి చేయండి. దీనినే ప్రాచీన రాజయోగము అని అంటారు. మీరు వ్యాపార-వ్యవహారాలలో కూడా ఉండండి, పిల్లలు మొదలైనవారిని కూడా సంభాళించండి, కానీ కేవలం బుద్ధియోగాన్ని ఇతరులందరి నుండి తొలగించి నాతో జోడించండి. ఇదే అన్నింటికన్నా ముఖ్యమైన విషయము. ఇది అర్థం చేసుకోకపోతే ఏమీ అర్థం చేసుకోనట్లే. జ్ఞానము గురించైతే - మీరు చాలా మంచి జ్ఞానాన్ని ఇస్తున్నారు, పవిత్రత కూడా బాగుంది కానీ మేము పవిత్రముగా ఎలా అవ్వాలి? అని అంటారు. ఈ విషయాన్ని ఎప్పటికీ అర్థం చేసుకోరు. దేవతలు సదా పవిత్రముగానే ఉండేవారు కదా, వారు అలా ఎలా తయారయ్యారు? ఈ విషయాన్నే మొట్టమొదట అర్థం చేయించాలి. తండ్రి అంటారు, మీరు నన్ను స్మృతి చేయండి. స్మృతి ద్వారానే పాపాలు అంతమవుతాయి మరియు మీరు దేవతలుగా అయిపోతారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వయాన్ని నిరుపేదల నుండి షావుకారులుగా చేసుకునేందుకు తండ్రి నుండి అవినాశీ జ్ఞాన రత్నాలను తీసుకోవాలి, ఈ ఒక్కొక్క రత్నము లక్షల రూపాయల విలువైనది, వీటి విలువను తెలుసుకొని ఈ చదువును చదవాలి. ఈ చదువే సంపాదనకు ఆధారము, దీని ద్వారానే ఉన్నత పదవిని పొందాలి.

2. రామ సాంప్రదాయములోకి వచ్చేందుకు సంపూర్ణ పవిత్రముగా ఉన్న ఆ ఒక్క తండ్రి ఎవరైతే ఉన్నారో, వారి సాంగత్యమునే చేయాలి. చెడు సాంగత్యము నుండి సదా దూరముగా ఉండాలి. అందరి నుండి బుద్ధియోగాన్ని తొలగించి ఒక్క తండ్రితో జోడించాలి.

వరదానము:- శక్తిశాలీ స్మృతి ద్వారా క్షణములో పదమాల సంపాదనను జమ చేసుకునే పదమాపదమ భాగ్యశాలీ భవ

మీ స్మృతి ఎంత శక్తిశాలిగా ఉండాలంటే, ఒక్క క్షణకాలపు స్మృతి ద్వారా పదమాల సంపాదన జమ అవ్వాలి. ఎవరి యొక్క ప్రతి అడుగులో పదమాలు ఉంటాయో, వారికి ఎన్ని పదమాలు జమ అయిపోతాయి, అందుకే 'పదమాపదమ భాగ్యశాలి' అని అంటారు. ఎవరికైనా మంచి సంపాదన జరిగితే వారి ముఖములోని ప్రకాశమే పేరుగా ఉంటుంది. కావున మీ ముఖము ద్వారా కూడా పదమాల సంపాదన యొక్క నషా కనిపించాలి. ఎటువంటి ఆత్మిక నషా, ఆత్మిక సంతోషము ఉండాలంటే, ఇతరులు - వీరు అతీతమైనవారు అని అనుభవము చేయాలి.

స్లోగన్:- డ్రామాలో అంతా మంచిగానే అయ్యేది ఉంది, ఈ స్మృతి ద్వారా నిశ్చింత చక్రవర్తులుగా అవ్వండి.